# ఇండియన్ ఎకానమీ

**1.** కిందివాటిలో సరైన వాక్యాలను గుర్తించండి.

ఎ) ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలో మనదేశం నుంచి వస్తువులు, ఉత్పత్తులు ఎర్ర సముద్రం, పర్షియన్ ఎడారిని ఆనుకుని ఉన్న దేశాలకు, ఆగ్నేయాసియా దేశాలకు ఎగుమతి అయ్యేవి.

బి) మధ్య ఆసియా, పశ్చిమ ఆసియా దేశాలకు భూమార్గాన జరిగే వ్యాపారం ముల్తానీల చేతిలో ఉండేది.

సి) దేశంలోని తీరప్రాంతాలు, ఉత్తర, మధ్య భారతదేశాల మధ్య జరిగిన వ్యాపారం మార్వాడీ, గుజరాతీల చేతిలో ఉండేది.

1) ఎ, బి మాత్రమే 2) బి, సి మాత్రమే 3) ఎ, సి మాత్రమే 4) ఎ, బి, సి

**2.** అప్పటి కరెన్సీ అయిన 'టంక'లో 40 వ వంతు విలువ కలిగిన (1/40) బహర్లి అనే నాణాన్ని ప్రవేశపెట్టిన ఢిల్లీ సుల్తాన్ ఎవరు?

1) ఆల్తమస్ 2) బహ్లాల్ లోడి 3) మహ్మద్ బీన్ తుగ్లక్ 4) ఫిరోజ్‌షా తుగ్లక్

**3.** కిందివాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) సుల్తాన్‌కు చెందిన సొంత భూమిని 'ఖలీసా' అని పిలిచేవారు.

2) దివాన్ ఇ-రియాసత్, షహనా-ఇ-మండి అనే ప్రభుత్వాధికారులను అల్లాఉద్దీన్ ఖిల్జీ నియమించాడు.

3) సుల్తాన్‌ల కాలంలో పరిగణా అధికారిని (రెవెన్యూ) 'అమిల్' అనేవారు.

4) మహ్మద్ బీన్ తుగ్లక్ తన రాజ్యంలో ప్రజల మీద వేసిన 26 రకాల పన్నులను తొలగించిన విషయం 'ఫతూహత్-ఎ-ఫిరోజ్ షాహి' అనే గ్రంథం ద్వారా తెలుస్తుంది.

**4.** కింది శాఖలను వాటి అధికారులతో జతపరచండి.

| శాఖ | అధికారి |
|---|---|
| i. దాబీర్ | A) ఆడిటర్ జనరల్ |
| ii. ముస్త్రిఫ్-ఎ-మాయలిక్ | B) ఆర్థిక శాఖకు అధిపతి |
| iii. ముస్తౌఫ్-ఎ-మాయలిక్ | C) అకౌంటెంట్ జనరల్ |
| iv. వకీల్ | D) గుమస్తా |

1) i-D, ii-C, iii-A, iv-B 2) i-C, ii-A, iii-D, iv-B

3) i-B, ii-A, iii-D, iv-C 4) i-B, ii-C, iii-D, iv-A

**5.** ఢిల్లీ సుల్తాన్‌ల కాలంలోని కరెన్సీ అయిన వెండి 'టంక'ను ఎన్ని 'జితాల్'గా విభజించారు?

1) 15 2) 48 3) 40 4) 36

**6.** కిందివాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) దాదాభాయ్ నౌరోజీ 'సంపద తరలింపు సిద్ధాంతాన్ని' ప్రతిపాదించాడు.

2) నౌరోజీ 'పావర్టీ అండ్ అన్‌బ్రిటిష్ రూల్ ఇన్ ఇండియా' గ్రంథ రచయిత.

3) భారత్‌లో జాతీయాదాయాన్ని మొదటగా లెక్కించింది నౌరోజీ.

4) నౌరోజీ భారత జాతీయ కాంగ్రెస్‌లో అతివాద వర్గానికి చెందిన నాయకుడు.

**7.** కిందివాటిలో మహల్వారి పద్ధతికి సంబంధించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) 1833 లో హాల్ట్ మెకంజీ మెమోరాండంలో వ్యక్తమైన భావాలే ఈ మహల్వారి విధానం ఏర్పడటానికి కారణం.

2) ఈ విధానంలో ముందుగా బ్రిటిష్ ప్రభుత్వం స్థూల ఉత్పత్తిలో 2/3 వ వంతును వాటాగా కోరింది.

3) మహల్వారి విధానం ద్వారా గ్రామాల్లోని రైతులకు ప్రయోజనం కలిగింది.

4) విలియం బెంటింక్ కాలంలో ఈ విధానంలోని శిస్తును 50% తగ్గించాడు.

**8.** 'గంగానది ఒడ్డున ఉన్న సంపదనంతా పీల్చేసి, థేమ్స్ నది ఒడ్డున కక్కే స్పాంజిలాంటిదే భారతదేశంలోని బ్రిటిష్‌వారి పరిపాలనా విధానం' అని పేర్కొన్న నాయకుడు?

1) ఆర్.సి. దత్ 2) సుమల్లివాన్
3) ఎం.జి. రనడే 4) దాదాభాయ్ నౌరోజీ

**9.** వరదలు, కరవులులాంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు గ్రామీణ రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వాలు ఇచ్చే రుణాలను 'తక్కావి' రుణాలు అంటారు. అయితే మన దేశంలో మొదటగా ఇలాంటి రుణాలను ఎవరు ప్రవేశపెట్టారు?

1) జవహర్‌లాల్ నెహ్రూ 2) మహ్మద్ బిన్ తుగ్లక్
3) మొగల్ చక్రవర్తి అక్బర్ 4) ఇల్‌టుట్‌మిష్ / ఆల్తమస్

**10.** బ్రిటిష్‌వారు భారతదేశానికి వ్యాపారం కోసం వచ్చారు. అయితే ఏ యుద్ధం తర్వాత వారు మొగల్ చక్రవర్తి నుంచి శిస్తు వసూలు చేసే హక్కును అధికారికంగా పొందారు?

1) ప్లాసీ యుద్ధం - 1757 2) 3 వ పానిపట్టు యుద్ధం - 1761
3) బక్సార్ యుద్ధం - 1765 4) బెంగాల్ యుద్ధం - 1775

**11.** కిందివాటిలో భారతదేశంలో ప్రణాళికలు, వాటి అమలు కాలానికి సంబంధించి సరికాని దాన్ని గుర్తించండి.

1) 5 వ ప్రణాళిక 1974-78 2) 8 వ ప్రణాళిక 1990-96
3) 7 వ ప్రణాళిక 1985-90 4) 12 వ ప్రణాళిక 2012-17

**12.** కిందివాటిలో మొదటి పంచవర్ష ప్రణాళికా కాలానికి చెందనిది ఏది?

1) భాక్రానంగల్ ప్రాజెక్ట్ 2) హీరాకుడ్ ప్రాజెక్ట్
3) మాచ్‌ఖండ్ జల విద్యుత్ ప్రాజెక్ట్ 4) దుర్గాపూర్ ఉక్కు కర్మాగారం

**13.** ఏ కార్యక్రమ పని తీరును పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం బల్వంత్‌రాయ్ మెహతా కమిటీని నియమించింది?

1) సమాజ అభివృద్ధి కార్యక్రమం 2) జాతీయ విస్తరణ సేవా పథకం
3) పాఠశాల విద్యావిస్తరణ పథకం 4) 1, 2

**14.** భారతదేశంలోని పంచవర్ష ప్రణాళికలను వాటి నమూనాలతో జతపరచండి.

| | |
|---|---|
| i. 3 వ ప్రణాళిక | A) ప్రణబ్ ముఖర్జీ |
| ii. 5 వ ప్రణాళిక | B) అశోక్ మెహతా |
| iii. 7 వ ప్రణాళిక | C) మధు దండావతే |
| iv. 9 వ ప్రణాళిక | D) వకీల్ బ్రహ్మానంద |
| v. 8 వ ప్రణాళిక | E) డి.సి. ధార్ |

1) i-B, ii-E, iii-D, iv-C, v-A 2) i-A, ii-C, iii-D, iv-E, v-B
3) i-A, ii-B, iii-C, iv-D, v-E 4) i-B, ii-E, iii-A, iv-D, v-C

**15.** ఆర్థిక సంస్కరణల నేపథ్యంలో బీమా కంపెనీలను నియంత్రించడానికి ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ డెవలప్‌మెంట్ అథారిటీని ఎక్కడ స్థాపించారు?

ఎ) హైదరాబాద్ 2) ముంబయి సి) న్యూదిల్లీ 4) కోల్‌కతా

**16.** అంత్యోదయ పథకానికి సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?

ఎ) ఈ పథకాన్ని దేశంలో తొలిసారిగా 1977 లో ప్రవేశపెట్టారు.

బి) 2001 డిసెంబరు 24 నుంచి అంత్యోదయ అన్న యోజనగా పిలుస్తున్నారు.

సి) 2012 నవంబరు 24 నుంచి దీన్ని ఆహార భద్రత పథకంగా పిలుస్తున్నారు.

1) ఎ, బి, సి సరైనవి 2) ఎ, సి మాత్రమే 3) ఎ, బి మాత్రమే 4) బి, సి మాత్రమే

www.eenadupratibha.net

**17.** స్వయం ఉపాధి పథకాలు కానివాటిని గుర్తించండి.

1) TRYSEM, HADP　2) MFALA, DPAP　3) DWCRA, GKY　4) EAS, RLEGP

**18.** ఏ పథకాన్ని విలీనం చేయడం ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రూపొందించారు?

1) SGRY + NFFWP　2) NEEP + RLEGP　3) MWS + GKY　4) ఏదీకాదు

**19.** కిందివాటిలో మొదటి పంచవర్ష ప్రణాళికా కాలంలో ఏర్పాటుకాని సంస్థ ఏది?

1) కేంద్ర గణాంక శాఖ　2) భారతీయ టెలిఫోన్ ఇండస్ట్రీ

3) రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్　4) కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

**20.** కిందివాటిని జతపరచండి.

i) నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్　A) 1965

ii) ఎయిర్ ఇండియా　B) 1964

iii) బొకారో ఇనుము ఉక్కు కర్మాగారం　C) 1955

iv) భారత ఆహార సంస్థ　D) 1953

1) i-C, ii-D, iii-B, iv-A　2) i-D, ii-A, iii-B, iv-C

3) i-C, ii-A, iii-B, iv-D　4) i-B, ii-D, iii-A, iv-C

**21.** 1960 లో ఆదాయ అసమానతలను (పంపిణీలో) పరిశీలించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఏది?

1) దత్ కమిటీ　2) రాజా చెల్లయ్య కమిటీ

3) మహలనోబిస్ కమిటీ　4) అశోక్ మెహతా కమిటీ

**22.** మన దేశంలోని వస్త్ర పరిశ్రమకు సంబంధించి సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) ఇది అతిపురాతనమైన (మన దేశంలో) పరిశ్రమ.

2) ఇది అత్యధిక మందికి ఉపాధిని కల్పించే అతిపెద్ద పరిశ్రమ.

3) ఇది వ్యవసాయాధారిత పరిశ్రమ.

4) ఇది శ్రమసాంద్రిత పరిశ్రమ.

**23.** కిందివాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.

1) 1993 లో వస్త్ర పరిశ్రమను లైసెన్సింగ్ పరిధి నుంచి తొలగించారు.

2) 1997 లో చేనేత రంగంపై 'మీరా సేథ్ కమిటీ'ని నియమించారు.

3) 2000 లో సత్యం కమిటీ సిఫారసుల మేరకు 'నేషనల్ టెక్స్‌టైల్ పాలసీ'ని ఏర్పాటు చేశారు.

4) జి.డి.పి.లో 1.4% వాటాను వస్త్ర పరిశ్రమ అందిస్తోంది.

**24.** 1998 లో ఏ కమిటీ సిఫారసుల మేరకు చక్కెర పరిశ్రమలను లైసెన్సింగ్ విధానం నుంచి తొలగించారు?

1) మహాజన్ కమిటీ　2) గుండురావ్ కమిటీ　3) సేన్ కమిటీ　4) సత్యం కమిటీ

**25.** ప్రపంచంలో జనుము ఉత్పత్తి, ఎగుమతుల్లో మొదటి రెండు స్థానాల్లో ఉన్న దేశాలను గుర్తించండి.

1) భారతదేశం, పాకిస్థాన్　2) భారతదేశం, బంగ్లాదేశ్　3) బంగ్లాదేశ్, భారతదేశం　4) బంగ్లాదేశ్, పాకిస్థాన్

**26.** పెట్టుబడుల ఉపసంహరణలపై సి. రంగరాజన్ కమిటీ చేసిన సిఫారసుల్లో సరైన వాక్యాలను గుర్తించండి.

1) కీలక రంగాల్లో 49 శాతం పెట్టుబడుల ఉపసంహరణ చేయవచ్చని సూచించారు.

2) కీలక రంగాలు కాకుండా మిగిలిన వాటిలో 74 శాతం పెట్టుబడులు ఉపసంహరించ వచ్చని సూచించారు.

3) ఒక రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటును సూచించారు.

4) పైవన్నీ



www.eenadupratibha.net

**27.** కింది పారిశ్రామిక తీర్మానాలు, వాటి ప్రాధాన్యతలను జతపరచండి.

i. 1948 పారిశ్రామిక విధానం | A) ప్రభుత్వ రంగానికి అత్యధిక ప్రాధాన్యం
ii. 1956 పారిశ్రామిక విధానం | B) ప్రైవేట్ రంగానికి అత్యధిక ప్రాధాన్యం
iii. 1977 పారిశ్రామిక విధానం | C) మిశ్రమ ప్రాధాన్యం
iv. 1991 పారిశ్రామిక విధానం | D) చిన్నతరహా పరిశ్రమలకు అత్యధిక ప్రాధాన్యం

1) i-C, ii-A, iii-D, iv-B  2) i-B, ii-A, iii-D, iv-C
3) i-D, ii-C, iii-A, iv-B  4) i-A, ii-C, iii-D, iv-B

**28.** 1973 లో ఎవరి సూచనల మేరకు పారిశ్రామికీకరణ విధాన ప్రకటన చేశారు?

1) ఆర్.సి. దత్  2) శ్యామాప్రసాద్ ముఖర్జీ  3) రంగరాజన్  4) మహలనోబిస్

**29.** 1969 లో ఇందిరా గాంధీ ఎన్ని బ్యాంక్‌లను జాతీయం చేశారు? వాటి మూలధనం ఎంత?

1) 14, రూ. 200 కోట్లు పైబడి  2) 20, రూ. 50 కోట్లు పైబడి
3) 14, రూ. 50 కోట్లు పైబడి  4) 6, రూ. 200 కోట్లు పైబడి

**30.** ప్రస్తుతం భారతదేశంలో ఎన్ని పరిశ్రమలు లైసెన్స్‌లను పొందాల్సి ఉంది?

1) 4  2) 5  3) 8  4) 10

**31.** అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధిక మూలధనం అందుబాటులో ఉన్నప్పటికీ మన ప్రభుత్వాలు చిన్న పరిశ్రమల స్థాపనకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఇందుకు గల కారణం ఏమిటి?

1) కేంద్రీకరణకు బదులుగా వికేంద్రీకరణ సాధ్యమవుతుంది.
2) శ్రమసాంద్రిత పరిశ్రమలు కావడం వల్ల నిరుద్యోగ సమస్యను కొంత వరకు పరిష్కరించవచ్చు.
3) ప్రాంతీయ అసమానతలను తగ్గించవచ్చు.
4) పైవన్నీ

**32.** వలసల్లో ముఖ్యంగా నైపుణ్యం లేని శ్రామిక వలసలు మనదేశం నుంచి ఏ దేశానికి జరుగుతాయి?

1) అమెరికా  2) ఆస్ట్రేలియా  3) ఐరోపా  4) పశ్చిమాసియా దేశాలు

**33.** మన దేశంలోని వలసలకు ముఖ్యంగా మహిళా వలసలకు కారణం ఏమిటి?

1) చదువు / విద్య  2) ఉద్యోగం  3) రాజకీయాలు  4) వివాహం

**34.** భారతదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం కార్మిక భాగస్వామ్య రేటు ఎంత?

1) 41.8%  2) 35.5%  3) 39.8%  4) 29.8%

**35.** పసుపు విప్లవం ఎవరి ఆధ్వర్యంలో ప్రారంభమైంది?

1) ఎం.ఎస్. స్వామినాథన్  2) వర్గీస్ కురియన్  3) శ్యామ్ పిట్రోడా  4) నార్మన్ బోర్లాగ్

## జవాబులు

**1-4; 2-2; 3-4; 4-1; 5-2; 6-4; 7-3; 8-2; 9-2; 10-3; 11-2; 12-4; 13-4; 14-1; 15-1; 16-3 17-4; 18-1; 19-3; 20-1 21-3; 22-2; 23-4; 24-1; 25-3; 26-4; 27-1; 28-1; 29-3; 30-2; 31-4; 32-4; 33-4; 34-3; 35-3.**

**రచయిత: కోటపాటి హరిబాబు**